క్లుప్తంగా

తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న అశోక్

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి పెద్దచెరువు భూములను దొరల హయాంలో అమాయక రైతులకు అమ్మి వాటిని పట్టా భూమిగా మార్చారని, చెరువుకు సంబంధించిన భూములను వెనక్కి తీసుకోవాలని తహసీల్దార్ రమేశ్ బాబుకు కాంగ్రెస్ నాయకుడు మ్యాకమల్ల అశోక్ బుధవారం వినతిపత్రం అందజేశారు. చెరువులోకి నీరు వస్తున్న క్రమంలో గండి పెడుతున్నారని, కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



హుజూరాబాద్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న వొడితెల ప్రణవ్, నాయకులు

హుజూరాబాద్: నియోజకవర్గంలోని జగ్గయ్యపల్లి, పాపక్కపల్లి, ఘన్ముక్కుల, బొంతుపల్లి, హిమ్మత్‌నగర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. నిరుపేదలకు చేయూతనందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు గూడెపు సారంగపాణి, నాయినేని రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ మహేందర్, పుల్లూరి సదానందం, వీణవంక మండలానికి చెందిన సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్‌హుస్సేన్, చదువు జయపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గట్టయ్య, సలీం, మోహన్‌రెడ్డి, నసీరొద్దీన్, ఈదునూరి సైడికుమార్, సంపత్ ఉన్నారు.

పోషకాహార వారోత్సవాలు

సైదాపూర్: మండలంలోని లస్మన్నపల్లి, గర్రెపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను బాలింతలు, గర్భిణులు, చిన్నారులు వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ సూచించారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, స్వరాజ్యం, ఏఎన్‌ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్త రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత



నిత్యావసర సరుకులు అందిస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి సేవా సంస్థ సభ్యులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన దాసరి మోహిత్ తండ్రి రాజు అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి గ్రామానికి చెందిన శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బుధవారం 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కనకయ్య, రవిశాస్త్రి, సిద్ధూ, మల్లేశం, రాజశేఖర్, నర్సయ్య, శంకర్, బాబు, పోచయ్య, ప్రశాంత్, సంతు, గంగాధర్, మధు, రవి పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



క్షేమంగా బయటపడిన కుటుంబ సభ్యులు

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్‌కు చెందిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో బైక్‌పై వెళ్తూ బుధవారం రాత్రి కేశవ పట్నం లోని బైపాస్ వద్ద నీటి ప్రవాహంలో పడిపోయారు. స్థానికులు తెలిపిన వివరాలు.. నాలుగు రోజులుగా వర్షం కురుస్తున్న వర్షాలకు కేశవపట్నం బైపాస్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతంలో వరదనీరు ప్రవహిస్తోంది. కేశవపట్నం నుంచి గ్రామానికి వెళ్తుండగా నీటిలో పడిపోయారు. మొబైల్ బ్రిడ్జి గుంతలో పడిపోయినా కుటుంబ సభ్యులు మాత్రం త్రుటిలో ప్రమాదం నుంచి బయట పడ్డారు. బైపాస్ నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని శ్రీకాంత్ ఆరోపించాడు.

రెండింటిలోనూ పాత్రే!



గన్నేరువరం: రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండలంలో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గన్నేరువరం మండలం ఏర్పడి 8 ఏళ్లు కావస్తున్నా సొసైటీ ఊసేలేదు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుస్తులాపూర్‌లో, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో కొనసాగుతుంది. ఓచోట సహకార సంఘం, మరోచోట మార్కెట్ కమిటీ ఉండటంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. గతంలో బెజ్జంకి మండలం రైతులకు అనుకూలంగా ఉండేది. ప్రస్తుతం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ కేంద్రంగా సొసైటీ సేవలు అందుతున్నాయి. కానీ ఇది మండలానికి 22 కిలోమీటర్ల దూరంలో ఉందని రైతులు వాపోతున్నారు.

- నుస్తులాపూర్‌లో సహకార సంఘం, బెజ్జంకిలో మార్కెట్ కమిటీ
- వేర్వేరు మండలాలతో అవస్థలు పడుతున్న గన్నేరువరం మండల రైతులు
- వచ్చే ఏడాది ముగియనున్న సహకార సంఘం పదవీకాలం
- గునుకులకొండాపూర్, గన్నేరువరంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు

ఇదీ పరిస్థితి

సొసైటీ ద్వారా రైతులు, గొర్రెల కాపారులు, ఇతరులు రుణాలు, ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు పెట్రోల్, డీజిల్ బంకులను సైతం ఏర్పాటు చేస్తున్నారు. 2016లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం జిల్లాలు, మండలాల విభజన చేపట్టింది. దీంతో బెజ్జంకి మండలం నుంచి 13 గ్రామ పంచాయతీలను విడదీసి గన్నేరువరం కేంద్రంగా మండలం ఏర్పాటు చేశారు. బెజ్జంకి మండలం సిద్దిపేట జిల్లాలో కలవగా, గన్నేరువరం కరీంనగర్ జిల్లాలోకి వచ్చింది. ఇదే క్రమంలో కేడీసీసీబీ మాత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లాగానే సేవలు అందిస్తుంది. గన్నేరువరం మండలానికి సంబంధించి సహకార సేవలను ఉమ్మడి బెజ్జంకి మండలం నుంచి 2019–20లో తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ సొసైటీకి బదిలీ చేశారు. ఇప్పటికీ బెజ్జంకి సొసైటీలోనే ఎక్కువ మంది రుణాలు తీసుకోవడం, చెల్లింపు చేస్తున్నారు. గన్నేరువరం మండలంలో గతంలో 1100 మందికి సభ్యత్వం ఉండగా ప్రస్తుతం 1320 చేరింది. నుస్తులాపూర్ సొసైటీ నుంచి దాదాపు 200 మంది రైతులు, ఇతరులకు రూ.13 కోట్ల రుణాలు అందించారు. మండల కేంద్రంలోనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మార్కెట్ కమిటీని ఏర్పాటు చేస్తే అనుకూలంగా ఉంటుందని, వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలులో ఇబ్బందులు ఉండవని రైతులు పేర్కొంటున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.

దూరం వెళ్లాల్సి వస్తోంది



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలు నుస్తులాపూర్‌లో కేంద్రంగా ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రుణాలకు సంబంధించి దూరంలోని నుస్తులాపూర్‌కు వెళ్లాల్సి వస్తోంది. గన్నేరువరంలో సొసైటీని ఏర్పాటు చేస్తే రైతులకు ఇబ్బందులు తొలగడంతో పాటు మరిన్ని సేవలు అందుతాయి.

– దుద్దు పర్శరాములు, రైతు, మైలారం

రైతులకు అనుకూలంగా ఉండాలి



సొసైటీని గునుకులకొండాపూర్, గన్నేరువరంలో ఏర్పాటు చేయాలని గతంలో కేడీసీసీబీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. అనివార్యకారణాలతో నిలిచిపోయింది. ప్రస్తుతం పాలకవర్గ పదవీకాలం ఫిబ్రవరిలో ముగియనుంది. అప్పటిలోగా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటే రైతులకు అనుకూలంగా ఉంటుంది.

– అలువాల కోటి, సొసైటీ మాజీ చైర్మన్, గన్నేరువరం

రైతుల వివరాల నమోదు పరిశీలన



కోరపల్లిలో రైతుల వివరాలను పరిశీలిస్తున్న డీఏవో భాగ్యలక్ష్మి, ఏడీఏ సునీత, ఏవో రజిత

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామంలో రేషన్‌కార్డు లేకుండా రుణమాఫీ కానీ రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) భాగ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. రైతుల దరఖాస్తులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ముందుగా పట్టణంలో కేడీసీఎంఎస్ ఎరువుల దుకాణంలో ఎరువుల నిల్వ, రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ సునీత, ఇన్‌చార్జి ఏవో రజిత, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారిగా(డీఏవో)బాధ్యతలు చేపట్టి బుధవారం పట్టణానికి వచ్చిన భాగ్యలక్ష్మిని జమ్మికుంట ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజవెల్లి మధు, కార్యదర్శి చిదురాల భాస్కర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సునీత, ఇన్‌చార్జి ఏఈవో గుర్రం రజిత, అసోసియేషన్ సభ్యులు వీరేశలింగం, శ్రీనివాస్, వొల్లాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం అందిస్తున్న మధు, తదితరులు

మడిపల్లిలో వైద్య శిబిరం



అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సంధ్య, సిబ్బంది

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధిలోని మడిపల్లి గ్రామంలో బుధవారం డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని 54 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి వారి రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ హెడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ సదానందం, ఏఎన్‌ఎంలు వనజ, సంధ్య, ఆశా కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల దుకాణాల పేరుతో అక్రమ వసూళ్లు



మాట్లాడుతున్న పప్పుల సురేశ్, తదితరులు

కరీంనగర్‌టౌన్: వీధి వ్యాపారుల దుకాణాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేశ్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని బీఎంఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ నగరపాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లా ప్రభుత్వాసుపత్రి వెనకాల 126, శాతవాహన విశ్వవిద్యాలయ రహదారి పక్కన 25 షెడ్లు నిర్మించగా.. ఈ షెటర్ల కేటాయింపుల్లో దళారులు అక్రమ వసూళ్లకు తెర తీశారని ఆరోపించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులకు స్మార్ట్‌సిటీ నిధులతో ప్రభుత్వాసుపత్రి వద్ద, శాతవాహన యునివర్సిటీ వద్ద కలిపి 151 షెటర్లు నిర్మించారని, ఈ ఏడాది మార్చిలో నగరపాలక, రెవెన్యూ దరఖాస్తు ఆహ్వానించారని తెలిపారు. దుకాణాల కేటాయింపు కోసం 1,092 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని వీధి వ్యాపారుల నుంచి రూ.25,000 నుంచి రూ.50,000 వరకు వసూలు చేశారని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్ జిల్లా నాయకులు నక్క అరుణ్‌కుమార్, పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ తాండ్ర వివేక్

తిమ్మాపూర్: ఎల్‌ఎండీ ఎస్‌ఐగా తాండ్ర వివేక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ చేరాలు కరీంనగర్ త్రీ టౌన్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. 2014 బ్యాచ్‌కు చెందిన వివేక్ గతంలో హనుమకొండ జిల్లా వంగర, కరీంనగర్ జిల్లా గంగాధర, రామడుగు, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ తోపాటు సిద్దిపేట జిల్లా అక్కన్నపేట ఎస్సైగా పనిచేశారు. జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ తిమ్మాపూర్‌కు బదిలీపై రాగా సిబ్బంది స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఫిర్యాదారులు సమస్యలపై నేరుగా కలవాలని, పైరవీకారులకు చోటు ఇవ్వనని స్పష్టం చేశారు. అనంతరం తిమ్మాపూర్ సీఐ స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు స్పాట్ కౌన్సెలింగ్

జమ్మికుంట: మండలంలోని గండ్రపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఖాళీ సీట్ల భర్తీకి గురువారం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఇందిరా బుధవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీలో ఎస్సీ–14, ఎస్టీ–2, మైనార్టీ–1, ఓసి–1, బైపీసీలో ఎస్సీ–3, ఎస్టీ–1, బీసీ–4, మైనారిటీ–1, ఓసీ–1 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు గురువారం అడ్మిషన్లు పొందవచ్చని, వివరాలకు 7995010583, 8500254935 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక



గణితం బోధిస్తున్న గోలి అరుణ

చిగురుమామిడి: మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులను ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. గోలి అరుణాదేవి(స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్, నవాబుపేట్), మాలోతు స్వరూప (స్కూల్ అసిస్టెంట్, కొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల), తంగళ్లపల్లి మధుకర్‌రావు, ఎస్. సత్యనారాయణరావు(చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్) విద్యాభివృద్ధికి కృషి చేయడంతోపాటు ఇతర సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపిక చేసింది.

డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం



డిప్యూటీ తహసీల్దార్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ రాణి

ఇల్లందకుంట: ఇల్లందకుంట డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించి తహసీల్దార్‌గా రాజన్నసిరిసిల్ల జిల్లాకు బదిలీపై వెళ్తున్న వరలక్ష్మిని తహసీల్దార్ రాణి, రెవెన్యూ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. విధి నిర్వహణలో తోటి ఉద్యోగులతో కలిసి పని చేసిన సేవలను వరలక్ష్మి గుర్తు చేసుకున్నారు. ఇల్లందకుంట మండల ప్రజలకు సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, ఆర్‌ఐ నాగరాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి శివారులో విద్యుత్ స్తంభానికి తీగజాతి మొక్కలు అల్లుకున్నాయి. కల్వల దారిలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ముల్లపొదలు, చెట్లకొమ్మలు కమ్మేస్తున్నాయి. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కుమారస్వామి, ట్రాన్స్‌కో ఏఈ, సెల్ నం : 83339 23879

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతీరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్హార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది,బుధ,గురు)–ఎంజీఆర్ చెన్నైసెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్హార్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్హార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్హార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్హార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్హార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- తిమ్మాపూర్ సీఐ స్వామి



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న సీఐ స్వామి, టీచర్లు, తదితరులు

తిమ్మాపూర్: విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ సీఐ స్వామి సూచించారు. మండలంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బుధవారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే లక్ష్యం చేరుకోవచ్చని తెలిపారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి గ్రామానికి, తల్లిదండ్రులకు, జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ వినోద, గ్రామ పెద్దలు రమేశ్, బాబు, శంకర్, సంపత్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఎలుక కళావతి, అలువాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సీట్ల సంఖ్య పెంచాలి

కరీంనగర్: జిల్లాలో చాలామంది విద్యార్థులు హాస్టల్ వసతి కోసం దరఖాస్తు చేసుకొని సీటు రాక వెనుదిరుగుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొందని, బీసీ కళాశాల హాస్టళ్లలో సీట్ల సంఖ్య పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బీసీ డీడీ అనిల్‌ప్రకాశ్‌కు అందజేశారు. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ ఒక విద్యాకేంద్రంగా మారుతుందని, ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్‌సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి ఇషాక్, జిల్లా కమిటీ నాయకులు

ఉద్యోగం పేరుతో డబ్బులు పోగొట్టుకున్న మహిళ

జమ్మికుంట: ఉద్యోగం పేరుతో ఓ మహిళ డబ్బులు పోగొట్టుకోగా బుధవారం రాత్రి కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు. మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంట గ్రామానికి చెందిన వరంగంటి శృతి అనే యువతి స్నాప్‌చాట్‌లో పరిచయమైన ఓ వ్యక్తి ఫ్లిప్‌కార్డులో పార్ట్ టైమ్ జాబ్ ఉంది, ఫ్లిప్‌కార్డులోని వస్తువులకు లైక్స్ కొడితే మనీ వస్తుందని, ముందుగా కొంత పెట్టుబడి పెడితే లాభం పొందుతారని నమ్మించాడు. దీంతో యువతి ఫోన్, గూగుల్ పే ద్వారా ఆగస్టు 27వ తేదీ నుంచి సెప్టెంబర్ మూడో తేదీ వరకు రూ.6,98,400 పంపించింది. తర్వాత ఆ వ్యక్తి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

అట్రాసిటీ కేసు నమోదు

కులంపేరుతో దూషించి, దాడికి పాల్పడిన ఓ వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. మున్సిపల్ పరిధి కేశవపూర్ గ్రామానికి చెందిన పాతకాల అజయ్ మూడు నెలల క్రితం జయశంకర్ జిల్లా చిట్యాల మండలం రేపాక గ్రామానికి చెందిన శివరాత్రి రవి కూతురును ప్రేమ వివాహం చేసుకున్నాడు. బుధవారం ఉదయం రవి ఇంటికి వచ్చి కులం పేరుతో దూషిస్తూ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డాడని, భార్యను తీసుకెళ్లాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా : 9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నం.: 1800 425 9899